COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 27 జనవరి, 2021.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్‌పై పన్నులను తగ్గించాలి.**

ప్రపంచ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు ఎన్నడూ లేనంతగా పతనమవుతున్నా మన దేశంలో మాత్రం అంతకంతకూ పెట్రోల్, డీజిల్ ధరలు ఎగబాకుతున్నాయి. ఎక్సైజ్ సుంకంతో అటు కేంద్ర ప్రభుత్వం ధరలు హెూరెత్తిస్తుంటే వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ ట్యాక్స్ పేర్లతో రాష్ట్ర ప్రభుత్వం అదనంగా భారం మోపుతోంది. ఈ ధరల పెంపులో దేశంలోనే మన రాష్ట్రం మూడవ స్థానంలో, దక్షిణాదిలో మొదటి స్థానంలో ఉన్నదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ భారాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి.

పెట్రోలు, డీజిల్ ధరలపై 31%, 22.5% వ్యాట్‌తోపాటు అదనంగా రు.4 అదనపు వ్యాట్ క్రింద వసూలు చేస్తోంది. ఇది చాలక రోడ్డు డెవలప్‌మెంట్ సెస్ వసూలు చేస్తోంది. దీంతో పొరుగు రాష్ట్రాల కన్నా ఎక్కువ ధరలు మన రాష్ట్రంలో అమలు అవుతున్నాయి. ఈ ధరల ప్రభావం రవాణా, నిత్యావసరాల ధరల మీద కూడా ప్రభావం చూపుతోంది. ఇప్పటికే కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో ప్రజలు ఉపాధి కోల్పోయి, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రజలకు భరోసా ఇవ్వవలసిన ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకోవడానికి పెట్రోల్, డీజిల్‌పై అదనపు భారాలు మోపడం సరికాదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్‌పై విచక్షణా రహితంగా పన్నులు, అదనపు చార్జీలను విధించడం మానుకోవాలి. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా ధరలను తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి